ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 09.09.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్టీ ఫిరాయించిన బి.ఆర్.ఎస్. పార్టీ శాసనసభ్యుల అనర్హతపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు ఈరోజు స్పీకర్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది.
2. హైదరాబాద్ కేంద్రంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిసేపటి క్రితం ప్రారంభించారు.
3. ఖమ్మం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముంపు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.
4. హైదరాబాద్ పర్యటనలో వున్న 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులు రాష్ట్రంలోని పురపాలక సంఘాలతో సమావేశం జరుపుతున్నారు.

హైకోర్టు ఆదేశం

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. యీ పిటీషన్లు అన్నింటిపైనా కలిపి విచారణ జరిపింది. సుదీర్ఘ వాదనలు విన్న అనంతరం స్పీకర్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో తాను సుమోటోగా యీ కేసు విచారణ చేపడతానని స్పష్టం చేసింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ పట్టించుకోవడం లేదంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

(డెస్క్)

Early-IIHT- Hyderabad:

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (IIHT) ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉదయం హైదరాబాద్ లో ప్రారంభించారు. లలిత కళా తోరణం వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హైదరాబాద్ IIHT ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. చేనేతలకు సంబంధించి వివిధ పరిజ్ఞానాలలో మూడేళ్ళ డిప్లమా కోర్సుల ద్వారా ఈ సంస్థ నైపుణ్యాలను అందిస్తుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి బోధన మొదలు కానుండగా, 60 సీట్లూ ఇప్పటికే భర్తీ అయ్యాయి. జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతన్నకు చేయూత పథకం కింద 36 వేల మందికి పైగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి 290 కోట్ల రూపాయలు విడుదల చేసారు. నేతన్న అభయహస్తం కార్యక్రమం

లోగోను ఆవిష్కరించారు. వివిధ సహకార సంఘాలు, ఇతర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. చేనేతలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని వివిధ సహకార సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

---- MSL

ఖమ్మం - వర్షాలు

ఖమ్మం జిల్లాలో నిన్న మధ్యాహ్నం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేని భారీ వర్షాలతో జిల్లాలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. సింగరేణిలో భూ ఉపరితల బొగ్గు గనుల్లో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. మున్నేరు, ఆకేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మున్నేరు వరద తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతోంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. మరికొద్ది రోజులు భారీ వర్షాలు కురుస్తాయనే సమాచారం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. అలాగే, పంటల నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరగా అంచనాలు రూపొందించాలని సూచించారు.

(పిటీసీ)

భద్రాచలం

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం నీటి మట్టం 25 అడుగులకు చేరింది. ఇదిలా ఉండగా, భద్రాచలం వద్ద గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఏర్పడిన బురద మట్టిని గ్రామ పంచాయితీ సిబ్బంది తొలగిస్తున్నారు. వినాయక నిమజ్జనాలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు.

పిటిసి కొత్తగూడెం భద్రాచలం

వర్షాలు

కాగా, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, సూర్యాపేట, వరంగల్ , ఆసీఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, గద్వాల జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

(ప్రెస్ నోట్)

మహబూబాబాద్ – వర్షాలు

మహబూబాబాద్ జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. ముంపు ప్రాంతాల ప్రజల కోసం అధికారులు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని బయ్యారం మండలంలో అత్యధికంగా 41.2 మిల్లీమీటర్ల వర్షపాతం, అత్యల్పంగా పెద్ద వంగరలో 2.6 మిల్లీమీటర్లు, జిల్లాలో సరాసరి 19.5 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.

(పిటీసీ)

వరంగల్ - వర్షాలు

వరంగల్ జిల్లా వ్యాప్తంగా కూడా అన్ని ప్రాంతాలలో వర్షాలు కురుస్తున్నాయి. గత 24 గంటల్లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా 16.9 మిల్లీమీటర్ల మోస్తారు వర్షపాతం నమోదైనట్టు జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం వెల్లడించారు. గీసుకొండ, దుగ్గొండి, నల్లబెల్లి ,నర్సంపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, సంగెం, నెక్కొండ, వరంగల్ మండలాలలో మోస్తరు వర్షాలు కురిసాయని పేర్కొన్నారు.

వరంగల్ జిల్లా పిటిసి

బండి సంజయ్ – కరీంనగర్

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో ఈరోజు జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బీజేపీకి ప్రజల ఆదరణ రోజు రోజుకు పెరుగుతుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చలేని పరిస్థితిలో ప్రజల దృష్టిని మళ్లించడానికి హైడ్రాతో కూల్చివేతలు తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

(పిటీసీ)

శ్రీధర్ బాబు

వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళికలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒక ప్రకటనలో తెలియచేశారు. దీనికి సంబంధించి ఈ నెల 5న కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా రాష్ట్ర పరిశ్రమల కమిషనర్ డాక్టర్. మాల్సూర్ టాప్ అచీవర్స్ అవార్డును అందుకున్నారని తెలిపారు. అత్యుత్తమ సాధకులుగా (టాప్ అచీవర్స్) ఎంపికైన 17 రాష్ట్రాల్లో తెలంగాణ ఉందన్నారు.

(ప్రెస్ నోట్)

హైదరాబాద్ - పోలీస్ కమిషనర్

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లో శాంతి భద్రతలను మరింతగా మెరుగుపర్చడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్, నేరస్తులతో స్ట్రాంగ్ పోలీసింగ్ విధానం కొనసాగుతుందన్నారు. డ్రగ్స్ పై క్రిమినల్స్ పై ఉక్కుపాదం మోపుతామన్నారు. వినాయక నిమజ్జనం ఘట్టం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

(పీటీసీ)

సీఎం - కాళోజీ

ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ భాషా సాహిత్యానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ అంతటా సాహితీ గోష్టులను నిర్వహిస్తున్నరు. వరంగల్ కలెక్టరేట్లో కాళోజీ చిత్రపటానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూలమాలలు వేసి నివాళులర్పించారు.

(ప్రెస్ నోట్)

కాళోజీ నారాయణరావు

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు.

PTC

సిరిసిల్ల – వైద్యం

రాష్ట్రీయ బాల స్వస్థ (ఆర్ బి ఎస్ కే) కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంతరావు తెలిపారు. విద్యార్థులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 18 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన 36 మంది బాలలు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. వారిలో 18 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి వారిని హైదరాబాద్ లోని కార్పోరేట్ ఆసుపత్రికి తరలించామన్నరు. మిగిలిన వారికి అవసరమైన మేరకు మందులు ఇస్తున్నామన్నారు.

(పిటీసీ)

సంగారెడ్డి - పరిశోధన

సంగారెడ్డి మామిడి ఫల పరిశోధన కేందారన్ని ఉత్తరాఖండ్ ఉద్యాన వన పంటల వర్సిటీ వీసీ కౌశల్ , రీసెర్చ్ డాక్టర్ కే సీ పంత్ లు సందర్శించారు. ఫలపరిశోధన కేంద్రంలో మామాడి, అల్లనేరేడు, జామ పండ్లపై జరుగుతున్న పరిశోధనలను పరిశీలించారు. డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపుజీ ఉద్యాన వన వర్సిటీ వీసీ డాక్టర్ నీరజ, డైరెక్టర్ రీసెర్చ్ డాక్టర్ డి లక్ష్మినారాయణ, సీనియర్ శాస్త్రవేత వి సుచిత్ర పరిశోధనల వివరాలను వివరించారు.

(పిటీసీ)